ప్రజాశక్తి
శనివారం 5 అక్టోబర్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

అడ్డేలేని ఇసుక అక్రమ రవాణ

సాధారణ బుకింగ్‌కు లభించని మోక్షం - గుంటూరులో ఐదు వాహనాల స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ కార్మికులు, నిర్మాణ దారులు తీవ్ర ఇబ్బంది పడుతుండగా మరో వైపు అక్రమార్కులు అనధికారికంగా రీచ్‌లు, స్టాక్ పాయింట్‌ల నుంచి అక్రమంగా ఇసుక తీసుకువెళ్తున్నారు. దొరికితే దొంగ...దొరక్కపోతే దొర అన్న చందంగా ఇసుక అక్రమ వ్యాపారం సాగిపోతోంది. ఉచిత ఇసుక సరఫరా అనేక సమస్యలు ఉన్నాయని చెబుతున్న అధికారులు అక్రమాలకు ఇసుక ఎక్కడి నుంచి వస్తుందో చెప్పలేకపోతున్నారు. మైనింగ్ శాఖలో వేళ్లూకొని పోయిన అవినీతికి ఏ ప్రభుత్వం ఉన్నా నియంత్రించలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాలకు అనేక కుంటి సాకులు వెతికే అధికార యంత్రాంగం సొమ్ములు ఇస్తే ఎంత వరద ఉన్నా, అనుమతులు లేకున్నా ఇసుక అక్రమ రవాణాకు పచ్చజెండా ఊపుతున్నారు.

ఒక వైపు గత నెల రోజులుగా ఇసుక దొరక్క ఉమ్మడి జిల్లాలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారికి ఇసుక ఇస్తామన్న ప్రభుత్వ హామీ ఫార్సుగా మారింది. సాధారణ ప్రజల కన్నా వ్యాపారులు, అక్రమార్కులకే ఇసుక బుకింగ్‌కు అవకాశం దొరుకుతుందన్న విమర్శలు ప్రభలంగా విన్పిస్తున్నాయి. మూడ్రోజుల క్రితం అర్ధరాత్రి బుకింగ్ తెరవడం వెంటనే బుకింగ్‌కు కొంత మందికి అవకాశం రావడం, తరువాత బుకింగ్ మూసివేయడంపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో మరో 15 రోజుల వరకు ఇసుక అందుబాటులో ఉండబోదని ప్రభుత్వం నేరుగా ప్రకటించింది. ఈనెల 16 నుంచి 108 రీచ్‌లతో ఇసుక అందుబాటులోకి తీసుకువస్తామని గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష కుమార్ మీనా ప్రకటించారు. ఇసుక లేకపోవడంతో నిర్మాణం రంగంలో ఉపాధికి గండిపడింది. వేలాది మంది కార్మికులకు పనులులేక అల్లాడుతు న్నారు. అయితే సాధారణ ప్రజలకు, నిర్మాణ రంగంలో ఉన్న వారికి దొరకని ఇసుక అక్రమార్కులకు ఎలా దొరుకుతుందనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారు.

తాజాగా గుంటూరు తూర్పు తహశీల్దార్ శుక్రవారం ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సరైన ధ్రువపత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలు, మూడు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఒక్కో లారీకి రూ.25 వేలు, ట్రాక్టర్లుకు రూ.10 వేలు జరిమానా విధించారు. ఈమేరకు శుక్రవారం అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఇలా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా యథేశ్ఛగా సాగిపోతోంది. దీంతో 2019లో ఉత్పన్నం అయిన పరిస్థితులు మళ్లీ పునరావృత్తం అవుతున్నాయి. దీంతో ఉచిత ఇసుక కాదు కదా కొనుగోలుకు కూడా ఇసుక అందుబాటులో లేకపోవడం, అక్రమార్కులకు ఇసుక లభ్యం కావడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పల్నాడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఇవ్వడం మాని మింగుతున్నారు

- భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించండి
- తహశీల్దార్ కార్యాలయాల వద్ద కార్మికులతో కలిసి సిపిఎం ధర్నాలు

ప్రజాశక్తి-తాడేపల్లి, తాడేపల్లి రూరల్, పల్నాడు జిల్లా

ఇసుకును ఉచితంగా ఇస్తామని ఎన్నికలప్పుడు వాగ్దానం చేసిన కూటమి ఇప్పుడు విస్మరించి కార్మికులను, నిర్మాణదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయ్‌కుమార్ విమర్శించారు. ఉచిత ఇసుక విధానం అమలు కోసం సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల్లో భాగంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ తహశీల్దార్ కార్యాలయాల ఎదుట శుక్రవారం ధర్నాలు చేశారు. నరసరావుపేటలో జెసి సూరజ్ ధనుంజయ్‌కు, తాడేపల్లిలో తహశీల్దార్ డి.సీతారామయ్యకు వినతి పత్రాలిచ్చారు.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్ ఎదుట, గుంటూరు జిల్లా తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాల్లో విజయ్‌కుమార్, రామారావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచకుండా అమ్ముకుందని, 2లో

తాడేపల్లిలో ధర్నాలో మాట్లాడుతున్న పాశం రామారావు

ఐసిఐసిఐ బ్యాంకు ఎదుట జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న డిపాజిటర్లు

రోడ్డెక్కిన డిపాజిటర్లు

ఐసిఐసిఐ బ్యాంకు ఎదుట జాతీయ రహదారిపై రాస్తారోకో

ప్రజాశక్తి-చిలకలూరిపేట : స్థానిక ఐసిఐసిఐ బ్యాంకులో జరిగిన అవకతవకల నేపథ్యంలో అధికారుల నుండి స్పష్టమైన హామీ రాకపోవడంతో ఖాతాదారులు ఆందోళనకు దిగారు. శుక్రవారం బ్యాంక్ ఎదురుగా జాతీయ రహదారిపై రాస్తారోకోకు పూనుకున్నారు. గంటన్నరపాటు ఆందోళన అనంతరం పోలీసులు వారిని 2లో

పక్కదారి రాజకీయాలతో కాలక్షేపం

- సంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వం
- పదవీ ప్రమాణ స్వీకారంలో వైసిపి విమర్శలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కూటమి నేతలు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని వైసిపి నేతలు ఆరోపించారు. గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శుక్రవారం సాయంత్రం జిల్లా వైసిపి అధ్యక్షుడుగా అంబటి రాంబాబు, గుంటూరు, నర్సరావుపేట లోక్‌సభ స్థానాల పరిశీలకుడిగా నియమితులైన 2లో

ఆటలతో ఆరోగ్యవంతమైన సమాజం

క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న ఎపి జెఎసి చైర్మన్ కె.వి.శివారెడ్డి, ఎమ్మెల్సీలు, యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ రాష్ట్ర క్రీడోత్సవాల్లో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయులకు ఆటలు, వ్యాయామం జీవితంలో భాగం కావాలని, తద్వారా భావి భారత పౌరులైన విద్యార్థులను తీర్చిదిద్దటానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 26 జిల్లాల ఉపాధ్యాయులతో క్రీడోత్సవాలను గుంటూరు నగరంలో ఎన్టీఆర్ 2లో

నేడు తెనాలి డబుల్ హార్స్ ఫస్ట్ బ్రాండ్ అవుట్ లెట్ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

వ్యాపార రంగంలో దిగ్గజం తెనాలి డబుల్ హార్స్ మరో అడుగు ముందుకు వేసింది. రూరల్ గ్రామం నందివెలుగు నుంచి అత్తోట వెళ్లే మార్గంలో నూతనంగా ఫస్ట్ బ్రాండ్ అవుట్ లెట్ ఏర్పాటు చేసింది. దీన్ని శనివారం ఉదయం 8.39 గంటలకు ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఔట్లెట్‌ను తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ డైరెక్టర్ మునగాల లక్ష్మి శైలజ ప్రారంభించనున్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తులను వినియోగ దారు లకు పరిచయం చేసి తెనాలి ఖ్యాతిని ఖండాంతరాలకు విస్తరింపజేసిన ఘనత తెనాలి డబుల్ హార్స్ కే దక్కుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఇందుమతికి సిఎం సహాయ నిధి చెక్ అందచేస్తున్న ఎమ్మెల్యే

అనారోగ్య బాధితురాలికి రూ.1.65 లక్షల సాయం

ప్రజాశక్తి-గుంటూరు

అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుంటూరు తూర్పు నియోజకవర్గం, మంగళదాస్ నగర్ 1వ లైన్‌కి చెందిన లంకపల్లి ఇందుమతికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1,65,000లు విడుదల అయ్యాయి. ఇందుమతి తన చికిత్స కొరకు స్థానిక ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్‌ను సంప్రదించగా స్పందించిన ఆయన సిఎం సహాయ నిధికి సిఫార్సు చేశారు. బాధితురాలికి విడుదలైన నిధులను ఎమ్మెల్యే నసీర్ శుక్రవారం ఆమె ఇంటికి వెళ్లి చెక్కు అందచేశారు. ఈ కార్యక్రమంలో వేల్చూరి కిరణ్, చెట్టు కనకారావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల అభ్యున్నతికి కృషి

ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నిరుద్యోగులకు, యువతకు అందుబాటులో ఉంటానని వారి సమస్యల పరిష్కారం కోసంస కృషి చేస్తానని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. గుంటూరు లక్ష్మీపురంలో శుక్రవారం ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయాన్ని తన సతీమణి మాధవితో కలసి ప్రారంభించారు. గుంటూరు-కృష్ణా జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఆయన టిడిపి అభ్యర్థిగా పోటీచేసేందుకు ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యాలయం నుంచి ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రారంభించినట్టు తెలిపారు. అర్హులైన ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, పురంద్రీశ్వరి సహకారంతో తాను ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీకి సన్నద్ధం అవుతున్నట్టు తెలిపారు. ప్రధానంగా నిరుద్యోగులు, యువతకు ఉపాధి కల్పించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.కార్యాలయం ప్రారంభం కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు, ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్‌బాబు, నశీర్ అహ్మద్, కూటమి నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, చుక్కపల్లి రమేష్, కోవెల మూడి రవీంద్ర, డేగల ప్రభాకర్, రావెల సతీష్ బాబు, పిడికిటి తిలక్‌బాబు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఆటలతో ఆరోగ్యవంతమైన సమాజం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతున్న లక్ష్మణరావు

స్టేడియంలో శుక్రవారం ప్రారంభించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ బెల్లూను ఎగురవేసి క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. తొలుత ఎపి జెఎసి ఛైర్మన్ కె.వి.శివారెడ్డి క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే పేద విద్యార్థులను చదువుతోపాటు, ఆటల్లో తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగానికి నూతన విద్యా విధానం-2020 సవాలుగా మారిందన్నారు. కేరళ, తమిళనాడు ఎన్ఇపిని అమలు చేయబోమని చెప్పాయని, కానీ ఎపిలో మాత్రం అత్యుత్సాహంగా అమలు చేశారన్నారు. జిఒ 117 తెచ్చి ప్రాథమిక తరగుల్ని హైస్కూల్స్‌లో విలీనం చేశారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యని అందించడమే కాకుండా ఉపాధ్యాయులు ఇలా ఆటల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించటం అభినందనీయమని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఎపి జెఎసి ఛైర్మన్ కె.వి.శివారెడ్డి మాట్లాడుతూ ఐక్య ఉద్యమాల ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయుల కార్మికుల సమస్యలను పరిష్కరించుకోగలమని చెప్పారు. ఎపి జెఎసి ఆవిధమైన పాత్ర పోషిస్తుందన్నారు. ఉపాధ్యాయ ఉద్యమంలో యుటిఎఫ్‌కి ఒక ప్రముఖ స్థానం ఉందని అభినందించారు. ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ స్థాపించి 50 ఏళ్లలో పోరాటలతోపాటు ఉపాధ్యాయుల్లో ఆట, పాట నైపుణ్యాల పెంపుదల లక్ష్యంగా పనిచేసిందన్నారు. విద్యారంగ వికాసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం యుటిఎఫ్ కషి చేస్తుందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యారంగ వికాసం ఉపాధ్యాయుల సంక్షేమమే కాకుండా రాష్ట్ర ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ప్రజానీకానికి తోడుగా నిలబడే ప్రజా సంఘంగా కూడా యుటిఎఫ్ పేరుగడించిందన్నారు. కరువు సమయంలో గంజి కేంద్రాలు నడిపిన ఏకైక సంఘం, కోవిడ్‌లో రూ.3.5 కోట్లకుపైగా సేవా కార్యక్రమాలు చేపట్టిన సంఘం, వరద బాధితుల్ని ఆదుకున్న సంఘం యుటిఎఫ్ అని చెప్పారు. త్యాగాలతో హక్కులు సాధించిన పూర్వ నాయకుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పోరాటాల్లో అగ్రగామి సంస్థగా ఉపాధ్యాయుల విద్యార్థుల సమస్యల పరిష్కారంలో కీలక భూమికను పోషిస్తున్నామని తెలిపారు. స్వర్ణోత్సవాల వేళ గుంటూరులో క్రీడోత్సవాల నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జోజయ్య క్రీడల నిర్వహణకు రూ.50వేలు విరాళం సంఘానికి అందచేశారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఏఎన్ కుసుమకుమారి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కే.శ్రీనివాసరావు, కోశాధికారి బి.గోపీమూర్తి, గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, రాష్ట్ర ప్రచరణ విభాగం ఛైర్మన్ ఎం.హనుమంతరావు పాల్గొన్నారు.

ఇవ్వడం మాని మింగుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు టిడిపి వారు మింగేస్తున్నారని దుయ్యబట్టారు. ట్రాక్టర్ ఇసుక ధర వినియోగదారుడు ఇంటికి చేరే సరికి రూ.7 వేలవుతోందన్నారు. 2020 నుండి టన్ను ఇసుక రూ.550గా ఉంటే ఇప్పుడు రూ.2 వేలకూ దొరకడం లేదదన్నారు. ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకోవాలంటూ అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఆన్లైన్ ఓపెన్ చేసి ఆరగంటకే ఆపేస్తున్నారని విమర్శించారు. సామాన్యులకు దక్కని ఇసుక వందలాది ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలుతోందని మండిపడ్డారు. బడా కంపెనీలకే ఇసుక అందుతోందన్నారు. ప్రభుత్వ తీరుతో భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా పోయాయని ఆవేదన వెలిబుచ్చారు. తాడేపల్లి మండలంలో నాలుగు ఇసుక రీచ్‌లున్నా సుమారు 2000 మంది ఇసుక ముఠా కార్మికులు పనుల్లేవని, యంత్రాలతో ఇసుకను తోడమే ఇందకు కారణమని చెప్పారు. పల్నాడు జిల్లాలోని ధరణికోట, దిడుగు, మల్లాది, కస్తల, కోనూరు, చామ్రు, వెంకటాపురంతో పాటు పిడుగురాళ్ల నుండి పులిచింతలలో కూడా ఇసుక ర్యాంపులు ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి ఇసుక ఆన్లైన్ విధానం 24 గంటలు ఉండేటట్లు చూడాలన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాలకు రవాణాను అరికట్టాలన్నారు. ఇసుక మీద ఆధారపడి లక్షలాది భవన నిర్మాణ కార్మిక కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, సిమెంటు, ఇనుము అమ్మే వాపారులు, వారి వద్ద పని చేసే వారి కుటుంబాలూ ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే కోట్లాది రూపాయల జీఎస్టీ ద్వారా ఆదాయాలపై ప్రభుత్వ ఆధారపడి ఉన్నాయన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును, పథకాలను పునరుద్ధరించాలని, అందుకుగాను మెమో 1214ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రూ.7 కోట్ల బకాయిల క్లైములను పరిష్కరించాలని కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ తాడేపల్లి మండలంలోని కుంచనపల్లి, ప్రాతూరు, గుండెమెడ తదితర గ్రామాలు కృష్ణ నది పరివాహ ప్రాంతానికి దగ్గరగా ఉన్నా ట్రాక్టర్‌తో ఇసుకను ఇంటికి తరలించాలంటే రూ.6 వేలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. తాడేపల్లి మండలంలోని ఇసుక ముఠా కార్మికులకే క్వారీలను అప్పజెప్పి, ఉచిత ఇసుకను అందజేయాలన్నారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే, ఆ పార్టీ దళారులే ఇసుకను దోచుకుంటున్నారని విమర్శించారు. నరసరావుపేట ధర్నాలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, సిఐటియు నాయకులు గుంటూరు మల్లేశ్వరి, టి.పెద్దిరాజు, రబ్బాని, కె.రామారావు, జి.విజయబాబు, బి.బాలకోటయ్య, కె.సురేష్, బాలరాజు, తాడేపల్లి ధర్నాలో సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, నాయకులు ఎం.శ్రీనివాసరెడ్డి, ఎన్.నాగేశ్వరరావు, వై.బర్నబాస్, పి.కృష్ణ, ఎన్.విజయరాజు, కె.సాంబశివరావు, బి.గోపిరెడ్డి, బి.యషయ్య, ఎన్.దుర్గారావు, శాస్త్రి, ఐ.ఇసాక్, రామ తులసమ్మ, మేరెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పక్కదారి రాజకీయాలతో కాలక్షేపం

(మొదటి పేజీ తరువాయి)

మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి ప్రమాణ స్వీకార సభలో పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. వైసిపి హయాంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగిస్తామని కొత్తగా సూపర్ సిక్స్‌తో పాటు భారీ మేనిఫెస్టో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే అంశాలు తెరపైకి తెస్తున్నారని ధ్వజమెత్తారు. అందులో భాగంగానే తిరుమల లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారన్నారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ టిడిపిని ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మాజీ మంత్రి విడదల రజని మాట్లాడుతూ వైసిపి హయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పుడు మచ్చుకయినా కన్పించడం లేదన్నారు. విద్య, వైద్య రంగాలను కూటమీ ప్రభుత్వం గాలి కొదిలేశారని, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. సూపర్ సిక్స్ వంద రోజుల్లోనే డకౌట్ అయిందన్నారు. ఎమ్మెల్సీ ఎల్.అప్పిరెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకపోయినా జగన్ ప్రజలకు అండగా కార్యక్రమాలు తీసుకుంటున్నారని తెలిపారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మాట్లాడుతూ పార్టీనేతల మధ్య ఉన్న చిన్నచిన్న బేధాభిప్రాయాలున్నా వాటిని పక్కన పెట్టి చంద్రబాబును గద్దె దించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. లోకేష్ రెడ్ బుక్ పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తున్నాడని తాను గ్రీన్ బుక్ పెట్టి కష్టపడిన ప్రతి కార్యకర్త పేరు రాసుకుంటామని చెప్పారు. పడవలతో డీ కొట్టి ప్రాజెక్టులకు పడగొడతారా అని ప్రశ్నించారు. వెంకటేశ్వర స్వామిని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు నిర్ణయం చంద్రబాబుకు చెంపపెట్టు లాంటిదన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు, మేయర్ కావటి మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, వైసిపి నేతలు అంబటి మురళీ, దొంతిరెడ్డి వేమారెడ్డి, బలసాని కిరణ్, మందపాటి శేషగిరిరావు, అన్నాబత్తుని శివకుమార్, దయాసాగర్, నూరిఫాతిమా, పూనూరు గౌతంరెడ్డి తదితరులు ప్రసంగించారు.

రోడ్డెక్కిన డిపాజిటర్లు

(మొదటి పేజీ తరువాయి)

సర్దిచెప్పి పక్కకు తీసుకొచ్చారు. అనంతరం స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. తొలుత బ్యాంకు వద్ద ఉదయం 10 గంటలప్పుడు ఆందోళనకు దిగిన బాధితులు అనంతరం రాస్తారోకో చేశారు. రూ.కోట్లలో తాము మోసపోయినా బ్యాంకు అధికారులు, పోలీసులు సరైన సమాధానం చెప్పడంలేదని, పైగా తమను బయట ఉంచి వారు లోపల రహస్యంగా మాట్లాడుకుంటున్నారని విమర్శించారు. బంగారం, డబ్బులు పోగొట్టుకున్న తమకు బ్యాంకు నుండి స్పష్టమైన హామీఏమీ రావడం లేదని ఆవేదన వెలిబుచ్చారు.ఇదిలా ఉండగా నగదు గోల్‌మాల్‌పై బ్యాంకు జోనల్ మేనేజర్ సందీప్ మెహర్, రీజనల్ హెడ్ రమేష్ ఇతర ఉన్నత అధికారులు శుక్రవారం బ్యాంకులో విచారణ చేపట్టారు. గతంలో ఇక్కడ బ్రాంచి మేనేజర్‌గా పనిచేసిన దూడ నరేష్ చంద్రశేఖర పనిగా భావిస్తున్నారు. డిపాజిట్లు రెన్యువల్ చేయక పోవడం, ఓవర్ డ్రాఫ్టులు తీసుకోవడం వంటి అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించారు. రూ.30 కోట్ల వరకూ అక్రమాలు జరిగాయని, విచారణ పూర్తిస్థాయిలో జరిగితేనే మిగతా విషయాలు తెలుస్తాయని చెబుతున్నారు. అయితే దీనిపై ఇప్పటి వరకూ కేసు నమోదు కాకపోవడం గమనార్హం.

విజ్ఞాన్‌లో ప్రపంచ మానసిక ఆరోగ్య ఉత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

మానసిక ఆరోగ్యం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని, దీనిపై మనం ప్రతిరోజూ శ్రద్ధ తీసుకోవాల్సిందేనని విజ్ఞాన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఐదు రోజులపాటు నిర్వహించనున్న వరల్డ్ మెంటల్ హెల్త్‌డే ఉత్సవాలను శుక్రవారం వర్సిటీలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 5 రోజుల పాటు నిర్వహించబోయే కార్యక్రమాలకు సంబంధించిన బ్రోచర్‌ను వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు ఆవిష్కరించారు. ముందుగా విద్యార్థులందరూ యూనివర్సిటీ ప్రాంగణంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ బెలూన్లు చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం మన భావోద్వేగాలు, ఆలోచనలు, ప్రవర్తనలపై ప్రభావం చూపుతుందన్నారు. జీవితంలో ఒత్తిడి అనేది సాధారణం అని, కాని దానిని ఎలా నియంత్రించాలో నేర్చుకోవడం ముఖ్యమన్నారు. ఎంత కష్టమైన పనైనా ధైర్యంగా చేయడం, సమస్యలను పరిష్కరించడం ఒక మంచి లక్షణమన్నారు. మానసిక ఆరోగ్యానికి హాని కలిగించే అంశాలలో అవగాహన లేకపోవడం, మానసిక సమస్యలు ఉన్నా వాటిని గుర్తించకపోవడం, ఒంటరితనం, సమాజంలో ఉన్న సహాయాన్ని

వినియోగించుకోకపోవటం, ఒంటరిగా బాధపడడం, అనారోగ్యకర జీవనశైలి, ఆహారం, నిద్ర, వ్యాయామం లాంటివి సరిగా పాటించకపోవడమే ముఖ్య కారణాలు అని తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు స్నేహితులు, కుటుంబ సభ్యులతో మాట్లాడాలని, నిపుణుల సలహా తీసుకోవాలన్నారు. నిత్య వ్యాయామంతో శారీరక ఆరోగ్యం కాపాడుకోవడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు.కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పక్షం రోజుల్లో రహదారుల మరమ్మతులు

పనులు ప్రారంభించాలని అధికారులకు పెమ్మసాని ఆదేశం

నెల రోజుల్లో పారిశుధ్యం మెరుగుపడాలి

నగరపాలక సంస్థ అధికారులతో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు , వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు వెంటనే ప్రారంభిస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ పేర్కొన్నారు. గుంటూరులో పారిశుధ్యంపై 30 రోజుల నుండి 45 రోజులలో మార్పు కనబడేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో గుంటూరు నగరపాలక సంస్థ అభివృద్ధి పనులపై ఆయన అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మీడియాతో మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలు , వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేస్తామన్నారు. ఈ - ఆటోలను వెంటనే మరమ్మతులు చేసి చెత్తసేకరణకు వినియోగిస్తామన్నారు. రూ.15 కోట్ల ఖర్చుతో నాలుగు గార్బేజ్ ట్రాన్స్ఫర్ట్ స్టేషన్లకు త్వరలో స్థల సేకరణ చేస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న రెండు వందల ఈ -ఆటోలు చెత్తను సేకరించి ఎక్కడో వున్న డంప్ యార్డుకు వెళ్లలేనందున నాలుగు జిటిఎస్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాత్రి పూట శానిటేషన్ కు సంబంధించి ట్రాక్టర్లు అవసరం అని, వీటిని లీజ్కు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ గోరంట్ల కొండ మీద తాగునీటి ప్రాజెక్ట్ 2 ఏళ్ల నుండి పురోగతి లేదని, ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే విలీన గ్రామాలకు తాగునీటి సమస్య తీరుతుందని, కనుక పనులు వేగంగా చేయాలన్నారు. బ్రాడిపేట 4వ లైన్ రోడ్ పూర్తిగా ధ్వంసం అయిందని, నూతనంగా రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్తిపాడు ఎంఎల్ఏ రామాంజనేయులు మాట్లాడుతూ గుంటూరు నగరంలో 14 ఏళ్ల క్రితం విలీనమైన గ్రామాలకు తాగునీటిని అందించలేక పోతున్నామని, తక్షణం తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. వీధి కుక్కల కుంటుంబ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ ఇటీవల గుంటూరులో కురిసిన వర్షాలకు పాడైపోయిన రోడ్లు, క్రొత్తగా నిర్మించాల్సినరోడ్లు, శానిటేషన్, ఇ-ఆటో ల మరమ్మతులపై సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. మరమ్మతులలో వున్న వంద ఇ-ఆటో లకు రిపేరు చేయడంతో పాటు, అదనపు శానిటేషన్ సిబ్బందిని , వాహనాలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ సచివాలయాల వారీగా ప్రజా కమిటీలు వేసి వారిని కూడా ఇందులో భాగస్వామ్యం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషిచేస్తామని తెలిపారు. శాసన సభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ రహదారులన్ని పూర్తిగా గుంతల మయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 15 రోజుల్లో రోడ్ల మరమ్మతులు పూర్తి చేసే కార్యక్రమాన్ని వెంటనే మొదలు పెట్టేలా శుక్రవారం జరిగిన సమావేశంలో చర్చించామన్నారు. రాత్రి పూట చెత్త తొలగించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. శాసన మండలి సభ్యులు చంద్రగిరి ఏసురత్నం, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ సిహెచ్. ఓబులేసు , సిటీ ప్లానర్ రాంబాబు , పర్యవేక్షక ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్, సిఎం ఓ హెచ్ డా. శోభారాణి , డిప్యూటీ కమిషనర్లు సిహెచ్. శ్రీనివాస్, సి. వెంకటకృష్ణయ్య, . డి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంసిపిఐ(యు) నాయకులు శ్రీధర్ మృతికి పలువురు సంతాపం

ప్రజాశక్తి-గుంటూరు

యంసిపిఐ(యు) జిల్లా నాయకులు, రైతు ఉద్యమ నాయకులు శ్రీధర్ శుక్రవారం గుంటూరులోని స్వర్ణభారత్‌నగర్‌లో కన్నుమూశారు. ఆయన మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. ఈ మేరకు సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీధర్ వామపక్షాల ఐక్య ఉద్యమాలలో నిబద్ధతతో పాల్గొనేవారని, ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి మద్దతుగా జిల్లాలో జరిగిన కార్యక్రమాలు అన్నింటిలోనూ ఆయన పాల్గొన్నారు. వారి మృతికి సంతాపం తెలుపుతూ కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు.

రైతు సంఘాల సమన్వయ సమితి సంతాపం..

కాల్వ శ్రీధర్ మృతి బాధాకరం అని రైతు సంఘాల సమన్వయ కమిటీ పేర్కొంది. ఈ మేరకు కమిటీ నాయకులు కంచుమాటి అజయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. శ్రీధర్ సుదీర్ఘకాలం వామపక్ష, రైతు ఉద్యమాలలో పనిచేస్తూ అత్యంత పేదరికంలో కూడా తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలిచిన నాయకుడు అని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలున్నా పోరాటాలలో నిమగ్నం అయ్యేవారన్నారు. శ్రీధర్‌కు సంతాపాన్ని తెలియజేస్తూ శనివారం ఉదయం గుంటూరు స్వర్ణ భారతి నగర్ ఐదో లైన్లో ఆయన నివాసం వద్ద జరిగే సంతాప సభ జరుగుతుందని తెలిపారు.

చలపతి ఇంజినీరింగ్ కాలేజీకి జాతీయ అవార్డులు

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజికి జాతీయ స్థాయిలో రెండు ప్రతిష్టాత్మక అవార్డులు దక్కాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు. ఎఐసిటిఇ, ఎడ్యుస్కిల్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన ఎడ్యుస్కిల్ కనెక్ట్-2024 కార్యక్రమంలో ఎఐసిటిఇ ఛైర్మన్ టిజి.సీతారాం, సౌత్ ఏషియన్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ క్రిషన్ అగర్వాల్ చేతులమీదుగా కళాశాల ప్రిన్సిపాల్ అవార్డులు అందుకున్నారు. దేశ వ్యాప్తంగా పలు యూనివర్సిటీలు, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీలు ఈ పాల్గొన్న ఈ కార్యక్రమంలో చలపతి కాలేజికి ఇంజినీరింగ్ కాలేజిల విభాగంలో 8వ ర్యాంకు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. దీంతోపాటు సౌత్ సెంట్రల్ జోన్ నుండి బెస్ట్ పెర్ఫార్మింగ్ ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్-2024 అవార్డుకు కూడా ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సుజిత్ మాట్లాడుతూ విద్యార్థులకు నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కావాల్సిన నాణ్యమైన విద్యను అందించటంలో చలపతి విద్యా సంస్థలు ముందుంటాయని చెప్పారు.

జాతీయ అవార్డులతో వై.వి.ఆంజనేయులు, సుజిత్ తదితరులు

మానసిక ఒత్తిడిపై అవగాహన సదస్సు

కళాశాలలో శుక్రవారం మానసిక ఒత్తిడిని తగ్గించుకొని, ఉన్నత శిఖరాలను అదిగమించటంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సైకాలజిస్ట్ పి.విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్, బేసిక్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే నసీర్

శ్రీచైతన్యలో ఇంటర్ గేమ్స్, స్పోర్ట్స్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు : శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో మూడురోజులపాటు నిర్వహించనున్న ఇంటర్ గేమ్స్, స్పోర్ట్స్ ఎల్ఈఎం స్కూల్, శ్రీచైతన్య టెక్నోస్కూల్, బి.ఆర్.స్టేడియంలో ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలను గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు, విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీయటానికి కృషి చేయటం అభినందనీయం అన్నారు. శ్రీచైతన్య ఎగ్జిక్యూటివ్ ఎజిఎం ఈమని దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపటానికి ఈ క్రీడలు దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అశోక్, శేఖర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాసర్‌జీ, ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ కరీఫ్, జోనల్ ప్రిన్సిపాల్ కిషోర్ పాల్గొన్నారు.

గాయత్రీ దేవి అలంకారంలో భ్రమరాంబ అమ్మవారు

ప్రజాశక్తి తెనాలి

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో గాయత్రీదేవి అలంకారములో భ్రమరాంబ అమ్మవారు భక్తులను దర్శనమిచ్చారు. నవరాత్రులు పర్వదినములలో వివిధ ప్రత్యేక రూపములలో భ్రమరాంబ అమ్మవారు భక్తులకు దర్శినమిస్తారని ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. భక్తులు విశేషంగా దసరా ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమములో భాగముగా పి.వి.ఎ.ప్రసాద్, విజయవాడ వారిచే భక్తిరంజని, వాణిభాగవతారిణి, విజయవాడ వారిచే హరికథ కాలక్షేపం, ప్రఖ్య చిల్డ్రన్స్ ఆర్ట్స్ ధియేటర్, తెనాలి వారిచే కూచిపూడి నత్యం, శ్రీ శ్రీనివాస చైతన్య కళా నాట్యమండలి, గుంటూరు వారిచే శ్రీ కనకదుర్గా అమ్మవారి చరిత్ర తదితర కార్యక్రమములు భక్తులకు కనువిందు చేశాయి.

శ్రీదుర్గామల్లేశ్వరి దేవాలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక నల్లపాడు రోడ్డులోని సాయినగర్ వద్ద ఉన్న శ్రీదుర్గా మల్లేశ్వరి అమ్మ వారి దేవస్థానంలో దసరా ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. అమ్మవారికి శుక్రవారం బాలత్రిపుర సుందరి అలంకారంతో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త స్వామి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో అలంకరిస్తున్నట్టు చెప్పారు భక్తులందరూ అమ్మవారినిదర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు తీర్థ ప్రసాదాలను స్వీకరిం చాలని కోరారు. అమ్మవారికి డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి అనురాధ దంపతులు లడ్డు ప్రసాదాన్ని సమర్పించారు. 11వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమా నికి ప్రజుల పెద్ద ఎత్తున తరలి రావాలని ధర్మకర్త స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జానపాటి సీతారామ కుమార్ శర్మ, ఈశ్వరమ్మ, మస్తాన్ రెడ్డి, కె.అజిత్, కె.అనురాధ, కె.వెంకటేశ్వరరెడ్డి, వి.నారప్పరెడ్డి , దేవిరెడ్డి ప్రసాద్ రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు

మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా జడ్జి : తెనాలి
ఈ.పి. 61/2022 ఇన్ ఓ.యస్.386/2012

బిట్వీన్:
కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి .....డి.హెచ్.ఆర్
ఎదిరి
తానిగుండాల లక్ష్మీ మరియు ఇతరులు ... జె.డి.ఆర్స్.
1. తాని గుండాల లక్ష్మీ (1వ జె.డి.ఆర్)
భర్త జయప్రకాష్ రెడ్డి (లేటు)
2. తానిగుండాల ఉదయ ప్రకాష్ రెడ్డి (2వ జె.డి.ఆర్)
తండ్రి జయప్రకాష్ రెడ్డి (లేటు)
1, 2, వారలు డోర్ నెం.20-8-9/7, సాయిబాబా గుడి వద్ద, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.
3. తానిగుండాల ప్రియాంక తండ్రి విజయకుమార్ రెడ్డి డోర్ నెం. 1-10-19, చెరువు వారి వీధి, నాజరుపేట, తెనాలి.

సదరు ఈ.పి. నందు మీరు 1,2,6 జె.డి.ఆర్స్ అయి వున్నారు. సదరు పై ఈ.పి 11వ అదనపు జిల్లా కోర్టు నందు ఓ.యస్ నెం.386/2012 నందు వున్నటువంటి సొమ్మును జప్తు చేయు నిమిత్తము మీపై పై తెల్పిన ఈ.పి. పెండింగులో వున్నది. దరిమిలా సదరు ఈ.పి.లో మిమ్ములను 1, 2, 6వ జె.డి. ఆర్స్ అయిన మీకు కోర్టు వారు నోటీసులు పంపినను తీసుకొనక, జారీ అవ్వక, కాలయాపన జరుగుచున్న ందున సదరు కోర్టు వారి ఆర్డరు ప్రకారం 1, 2, 6 జె.డి.ఆర్‌పై ఆర్డర్ 21, రూల్ 52 నోటీసు మీకు పేపరు ప్రకటన ద్వారా కోర్టు నోటీసు ది. 23-10-2024 వాయిదా గలదని తెలియజేయడమైనది. సదరు వాయిదా ది. 23-10-2024 న 1, 2, 6 జెడి.ఆర్గ అయిన మీరు కాని, లేక మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పె తెల్పిన కోర్టులో ఉదయం 10-30 ని॥లకు హాజరు కావలెను, కానిచో మిమ్ములను కోర్టు వారు పిలిచి మీ పరోక్షమున ఈ.పిని తీర్మానించి తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.
వాయిదా తేది. 23-10-2024

యమ్.ఏ.హమీద్ బేగ్,
వాది తరపు న్యాయవాది,
తెనాలి **తెనాలి.**

IN THE COURT OF THE HON'BLE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT NARASARAO PET
I.A. No. 395/2021 in O.S. No. 208/2016

Between :
Lakanavarapu Venkata Siva Naga Rajashekar Babu and 2 others .... Petitioner / Plaintiff
And
1) Lakanavarapu Venkata Tirunadh (died)
2) Lakanavarapu Satyannarayana & 5 others .... Respondents / Defendants
To,
R7 : Lakanavarapu Rajashekar S/o Late Venkata Tirunadh, Hindu, aged about 49, Private Caterer, R/o D.No. 9-2-7, Arundelpet, Narasaraopet, Palnadu Dist - 522601. JCJC Narasaraopet.

పై నెంబరు గల దావాలో ఐ.ఎ. నెం. 395/2021 లో నీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేస్తున్నారని శ్రీ గౌరవ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేసియున్నారు. కనుక వాయిదా ది. 23-10-2024న మీరుకానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరయి పై కేసులో మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షంలో తీర్మానించబడును.
(బై ఆర్డర్ ఆఫ్ కోర్టు)
వాయిదా : 23-10-2024

పి.కోటేశ్వరరావు,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ నెం : 8519810616

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు.
-1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు- నల్లచెరువు. - బ్రాంచ్ ఆఫీస్ : రేపల్లె.
-బ్లాక్ నెం.21, #21-241,1st ఫ్లోర్, రూరల్ పోలీస్‌స్టేషన్‌రోడ్, వినాయకుడి గుడి దగ్గర, చిలకలూరిపేట-522616. ఫోన్ :9100202258

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-10-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 301.44 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు :డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Mahesh-Cell : 80088 12798

ఘనంగా ముక్త్యాలరాజా 107వ జయంతి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

రాజా వాసిరెడ్డి రామ గోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్ (ముక్త్యాలరాజా) 107వ జయంతి వేడుకలను కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల ఆధ్వర్యంలో విజయపురిసౌత్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముక్త్యాలరాజా విగ్రహానికి కెసిపి సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి మూల పురుషుడు ముక్త్యాలరాజా అని, ఆయన కృషి లేకపోతే సాగర్ ప్రాజెక్టు సాధ్యమయ్యేది కాదని అన్నారు. సాగర్ ప్రాజెక్ట్ కింద ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నల్గొండ, ఖమ్మం జిల్లాల రైతులు సిరులు పండిస్తున్నారని చెప్పారు. ఆనాడు భోస్లా కమీటికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆవశ్యకతను తెలియజేసి ప్రాజెక్టు రూపకల్పనలో ముక్త్యాల రాజా చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.మహేష్, ఐఎన్‌టియుసి అధ్యక్షులు ఒ.శివయ్య, జనరల్ సెక్రటరీ జి.లక్ష్మినారాయణ, సీనియర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఒడిలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మాచర్ల-చెన్నై బస్సు ప్రారంభం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల నుండి చెన్నైకి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును స్థానిక బస్టాండ్‌లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు మాచర్ల బస్సు బయలుదేరి కారంపూడి, వినుకొండ, పొదిలి, నెల్లూరు, సూళ్లూరుపేట మీదుగా చెన్నైకి వెళ్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మదార్‌సాహెబ్, జె.అక్కిరెడ్డి ఎస్.వేణు పాల్గొన్నారు.

బియ్యంతోపాటు కందిపప్పు, పంచదార

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రేషన్ కార్డుదారులకు ఈ నెల నుంచి బియ్యంతోపాటు కిలో కందిపప్పు, అరకిలో పంచదారనూ ఇస్తారని తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. ఈ మేరకు తన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కందిపప్పు ధర బహిరంగ మార్కెట్లో కిలో రూ.150-170 ఉండగా రేషన్ ద్వారా రూ.67కు ప్రభుత్వం సరఫరా చేస్తుందని, పంచదారి అరకిలో రూ.17కు అందిస్తుందని చెప్పారు. భవిష్యత్‌లో గోధుమ పిండినీ సరఫరా చేస్తుందన్నారు.

అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - రెంటచింతల

సిపిఎం మండల మహాసభ ఎం.ప్రకాష్‌రావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు బి.మహేష్ మాట్లాడారు. అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని, రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలను సత్వరం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక సరఫరాను సులభతరం చేయాలన్నారు. రెంటచింతలలో సులభ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలని కోరారు. ఈ మేరకు తీర్మానాలను మహాసభ ఆమోదించింది. కార్యదర్శిగా టి.నాగేశ్వరరావును తిరిగి ఎన్నుకున్నారు. యు.గురులింగరాజు, ఎలీషా పాల్గొన్నారు.

మాట ఇచ్చి పస్తులుంచుతున్న కూటమి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

స్థానిక వడ్డవల్లి పోలేరమ్మ గుడి వద్ద నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు భవన నిర్మాణ కార్మికులు ప్రదర్శన చేశారు. అనంతరం ధర్నాలో సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇసుకపై జీఎస్టీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ లభించే ఇసుక ఇతర తరలుతున్నా స్థానిక ప్రజలకు మాత్రం ఇల్లు కట్టుకోవడానికి ఇసుక దొరకడం లేదని విమర్శించారు. పనుల్లేక భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల జీవనం కష్టతరమైందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ మేరకు డిప్యూటీ తహశీల్దార్ రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్, నాయకులు ఎ.వీరబ్రహ్మం, సిఐటియు నాయకులు ఆర్.పురుషోత్తం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆర్.సైదులు, కె.ఆంజనేయులు, సాల్మన్‌రాజు, అంకమ్మరావు, కె.నరసింహారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల

ఉచిత ఇసుక సరఫరా హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చడం లేదని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ విమర్శించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టిన మూణ్ణెల్లకూ ఇసుకను ఇవ్వలేకపోతోందని, ఇప్పటికీ అధిక ధరకు కొనాల్సి వస్తోందని చెప్పారు. ఈ నేపథ్యంలో నిర్మాణ పనులు నిలిచి కార్మికుల కుటుంబాలు గడవడం కష్టమవుతోందన్నారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ వై.రంగారావుకు వినతి పత్రం అందించారు. నాయకులు సురేష్, వెంకటరత్నం, శోభన్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

తహశీల్దార్ కార్యాలయం వద్ద కార్మికులు సిపిఎం ఆధ్వర్యంలో గంటసేపు నిరసన చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు, సిపిఎం రూరల్ కార్యదర్శి సయ్యద్ వలి, వైసిపి నాయకులు డి.ప్రసాద్ మాట్లాడారు. భవన నిర్మాణంలో 32 రకాల పనులపై ఆధారపడి 30 లక్షల మంది కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారని, ప్రభుత్వ తీరుతో వీరి ఉపాధికి గండిపడి అర్ధాకలితో అలమటిస్తున్నారని విమర్శించారు. కార్మికుల

ఇసుకను అందుబాటులోకి తెచ్చి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని, వారికున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద శుక్రవారం ఆందోళనలు చేపట్టారు. ఉచితంగా ఇసుకును సరఫరా చేస్తామని చెప్పినా చేయకపోవడంతో కార్మిక కుటుంబాలు పనుల్లేక పస్తులుంటున్నాయని, ఇది ప్రభుత్వ వైఫల్యమేనని మండిపడ్డారు.

పిల్లల చదువుల కోసం ఫీజులూ చెల్లించలేని దుస్థితిలో ఉన్నారన్నారు. అమరావతి మండలంలో అనే గ్రామాల్లో ఇసుక ర్యాంపులున్నా సామాన్యులకు దక్కడం లేదని, అర్ధరాత్రి సమయాల్లో అక్రమార్కులు తరలించుకుపోతున్నా పోలీసులు, అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఎల్.ఏడుకొండలు, ఎ.రాంబాబు, స్వామి, ఎస్.కె రఫీ, సిహెచ్ మురారి, ఎస్.రాజకుమార్, వైసిపి నాయకులు టి.సూరిబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం పట్టణ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఉచితంగా ఇసుకను సరఫరా చేయడంతోపాటు పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లెయిములను పరిష్కరించాలని కోరారు. 60 ఏళ్లు దాటిన కార్మికులకు రూ.6 వేల పింఛనివ్వాలని, సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పథకాలు అమలు చేయాలని, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు సినియర్ అసిస్టెంట్

మస్తాన్‌కు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు బి.శంకరరావు, ఎస్.బాబు, కె.రోశయ్య, టి.ప్రతాప్‌రెడ్డి, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సిపిఎం మండల కన్వీనర్ టి.కోటేశ్వరరావు, కె.రోశయ్య, కె.వెంకటరావు, ఆర్.శ్రీరాములు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి టి.హనుమంతరావు మాట్లాడారు. ఉచిత ఇసుకంటూ ప్రభుత్వం చెబుతున్నా ట్రక్కు రూ.6 వేలకు కొనాల్సి వస్తోందని, సరఫరా సరిగా లేక పనులు మందగించాయని చెప్పారు. ఆన్‌లైన్ విధానం ద్వారా 24 గంటలు ఉచిత ఇసుకను అందుబాటులో ఉంచాలని కోరారు. కార్మికులకు గుర్తింపు కార్డులను రెన్యువల్ చేయాలన్నారు. సిహెచ్ యేషియ్య, ముస్తఫా, డి.చిన్నగోపి, బి.కొండలు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉచిత ఇసుక, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరణలో కూటమి ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదన్నారు. ట్రక్కు రూ.7,500కు కొనాల్సి వస్తోందని, అయినా ఇసుక దొరకడం లేదని చెప్పారు. సిమెంటు, ఇనుము ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్యులకు ఇంటి నిర్మాణం కలగానే మిగిలిందని ఆవేదన వెలిబుచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు నిలిచిన పథకాలను పునర్ధురించాలని డిమాండ్ చేశారు. షేక్ సిలార్, ఎం.లక్ష్మయ్య, కె.అప్పారావు, హుస్సేన్‌బాబు, శ్రీకాంత్, షేక్ బాబు, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ : తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు కె.హనుమంత్‌రెడ్డి, బి.వెకంటేశ్వర్లు మాట్లాడారు. కె.శివరా మకృష్ణ, ఆర్.మునివెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య, రామకృష్ణ, రాజ్యలక్ష్మి, చెరమ్మ, ఆర్.వెంకటరెడ్డి, సుభాష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల : తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన అనంతరం డిటి లక్ష్మీప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు నాయకులు సిహెచ్.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ మాట్లాడారు. జి.బాలకృష్ణ, టి.అమరలింగేశ్వరరావు, జి.జాలయ్య, ఎ.శ్రీనివాసరెడ్డి, ఎ.రంగారెడ్డి, జి.వెంకట సుబ్బారావు, శివనారాయణరెడ్డి, టి.రాజు పాల్గొన్నారు.





గుంటూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతున్న కె నళినీకాంత్, పెదకాకాని లో ధర్నా అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న వై నేతాజీ, శివాజి తదితరులు

దళారీ వ్యవస్థను నిర్మూలించి

ఉచిత ఇసుక ఇవ్వాలని వెల్లువెత్తిన నిరసన

తహశీల్దార్ కార్యాలయాల వద్ద సిపిఎం నాయకులు, కార్మికుల ధర్నాలు

అధికారులకు వినతి పత్రాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఉచిత ఇసుక పథకంలో దళారీ వ్యవస్థను నివారించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఎం గుంటూరు నగర కార్యదర్శి కె.నళినీకాంత్ డిమాండ్ చేశారు ఇసుక సమస్యపై శుక్రవారం గుంటూరు పశ్చిమ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. పార్టీ నగర నాయకులు బి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ధర్నాలో నళినీకాంత్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో వందలాది మంది నిర్మాణ కార్మికులు పనులు దొరుకుతాయని గంపెడాశతో అడ్డాలకు వచ్చి, ఇసుక అందుబాటులో లేక, పనులు లేక నిరాశతో వెనక్కి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇసుక అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ ప్రకటించిన మరుసటిరోజే బిల్డర్స్ అసోసియేషన్లు, అనేకమంది భవన యజమానులు గత మూడు నెలలుగా ఇసుక అందుబాటులో లేకపోవడం వల్ల నిర్మాణ పనులు కొనసాగించలేక పోతున్నామని కలెక్టర్‌ను కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారంటే సమస్య తీవ్రత అర్థమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారాలు మాని ప్రజలకు ఇసుకను అందుబాటులో తెచ్చేందుకై నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించే సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం ఐదేళ్లు ప్రక్కన పెట్టిందని, దీనివల్ల జిల్లాలో రూ.8కోట్ల పెండింగ్ క్లైయిమ్‌లు అందక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈప్రభుత్వమైనా బోర్డును పని చేయించి పథకాలు అమలు చేయించాలని కోరారు. ధర్నా అనంతరం పశ్చిమ తాహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి ముత్యాలరావు, నాయకులు ఆది నికల్సన్, షేక్.ఖాశింషహీద్, షేక్ ఖాశింవలి, జి.రమణ, షేక్.భాషా, సీతారామయ్య, బోస్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : ఇసుక సమస్యపై సిపియం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా పాత గుంటూరు బిఆర్ స్టేడియం నుండి ర్యాలీగా వెళ్లి గుంటూరు తూర్పు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం తహసిల్దార్‌కి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యుడు కె.శ్రీనివాసరావు, నాయకులు ఎస్.కార్తీక్ సైదా, టి. రవి, మైలా ముత్యాలరావు, రషీద్, సారధి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని : ఇసుక విషయంలో అవినీతిని అరికట్టి, అందరికీ అందుబాటులోకి తేవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. నేతాజీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెదకాకాని తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా వై నేతాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల మందిభవన నిర్మాణం కార్మికుల కుటుంబాలకు ఇసుక కొరత వలన జీవనం అస్తవ్యస్తమైందని పనులు లేక ఇసుక అధిక ధర వల్ల అనేక నిర్మాణాలు ఆగిపోయి గత ఐదు సంవత్స రాలుగా అనేకమంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఉచిత ఇసుక ఇస్తాము భవన నిర్మాణం కార్మికులను ఆదుకుంటాం అని హామీ ఇచ్చి వంద రోజులు గడిచిన ఉచిత ఇసుక ఇవ్వడం లేదని ఎన్నికల ముందు ఇచ్చిన ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టి బిల్డింగ్ కార్మికులకు ఎన్నికల వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిల్లింగ్ కార్మికుల జీవితాలకు గ్యారెంటీ అయిన సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . కార్యక్రమంలో సిపిఎం నాయకులు నన్నపనేని శివాజీ, కె.సత్యనారాయణ యు శివయ్య ఏ నాగేశ్వరావు సిహెచ్ రామకృష్ణ జెట్టి రాజ్యలక్ష్మి బొజ్జ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు: సిపిఎం పెదనందిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో పెదనందిపాడు, కాకుమాను తహశీల్దార్ కార్యాలయాల వద్ద కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్ఐకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్‌బాబు, నాయకులు కొత్త వెంకటశివరావు, చుక్కా యానాదులు, పి భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో

దుగ్గిరాలలో

పెదనందిపాడులో

తాడికొండలో

తెనాలిలో

తుళ్లూరులో

ప్రజాశక్తి - తుళ్లూరు : ఉచిత ఇసుక హామీ అమలు చేయాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేపట్టారు. చిత్తశుద్ధితో ఉచిత ఇసుక హామీని పారదర్శకంగా అమలు చేసి ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం రవి ప్రభుత్వాన్ని కోరారు అనంతరం తహశీల్దార్ సుజాతకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం భాగ్యరాజు,పేరం బాబురావు,పి వెంకటేశ్వర్లు,షేక్ జానీ, కుంభా ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : ఉచిత ఇసుకను పారదర్శకంగా అమలు చేయాలని సిపిఎం నాయకులు బొట్ల రామకృష్ణ,ఎస్‌డి సాదిక్, తాపీ మేస్త్రీ మీరావలి ఇన్‌ఛార్జి తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు.

ప్రజాశక్తి -ఫిరంగిపురం: మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు ఇబ్రహీం, సతీష్, నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -తాడికొండ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఉచిత ఇసుక హామీను అమలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ అన్నారు శుక్రవారం తాడికొండ తాసిల్దార్ దాసరయ్యకు ఈ మేరకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, ఏరువ అంజిరెడ్డి,బాణావత్ భద్రయ్య,జోజి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు : ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో చేబ్రోలు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావస్తున్న ఉచిత ఇసుక హామీని అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు హనుమంతురావు, మస్తాన్వలి, చింతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు: ప్రభుత్వ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వెంకయ్య కి నాయకులు నిమ్మకూరు రమేష్‌బాబు, దుర్గయ్య, ప్రసాదు, వాసుబాబు, పవన్ కుమార్, కాళిదాసు తదితరులు వినతి పత్రం అందజేశారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : ఉచిత ఇసుకను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దుగ్గిరాల తహశీల్‌దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు ప్రసంగించారు. అనంతరం తహ శీల్దార్ ఐ సునీతకు అర్జీని ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి బాలరాజు వై స్టాలిన్ వై బ్రహ్మే శ్వర రావు ఎం నాగమల్లేశ్వరరావు అద్దంకి పాములు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి: టిడిపి కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన ఉచిత ఇసుక హామీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మంగళగిరి పట్టణ, రూరల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళగిరి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం నాయకులు పి బాలకృష్ణ, వై కమలాకర్, వివి జవహర్లాల్, బి కోటేశ్వరి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం బాలాజీ, టి శ్రీరాములు, షేక్ జానీ భాష, జె శివ భవన్ నారాయణ, కే నాగేశ్వరరావు, కే వెంకటేశ్వర్లు, ఎస్ కోటేశ్వరరావు, వుద్దంటి దుర్గారావు, ఏ సాంబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

ప్రజాశక్తి-తెనాలి : కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని అమలుచేయాలని కోరుతూ సిపిఎం తెనాలి ఏరియా కమిటి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలి నిర్వహించారు. ర్యాలీ పట్టణంలోని మెయిన్ రోడ్డు, గాంధీ చౌక్, బోస్ రోడ్డు మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం సబ్ కలెక్టర్ వి సంజన సింహకు సిపిఎం నాయకులు వినతిపత్రం అందించారు. ర్యాలీలో పట్టణ భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెనాలి ఏరియా కార్యదర్శి కె బాబు ప్రసాద్, షేక్ హుస్సేన్ వాలి, భావన నిర్మాణ కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

చేబ్రోలులో

గుంటూరులో

ఫిరంగిపురంలో



పొన్నూరులో



మేడికొండూరులో

తొలగించిన ఉద్యోగ, కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మున్సిపాలిటీలో తొలగించిన కార్మికులను, అధికారులను విధుల్లోకి తీసుకోవాలని పల్నాడు జిల్లా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ అధికారులను కోరారు. శుక్రవారం మున్సిపల్‌కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ మున్సిపాల్టీలో ఆయా శాఖల్లో పని చేస్తున్న కొందరి ఉద్యోగులు, కార్మికులను ఎటువంటి కారణాలు లేకుండా విధులకు హాజరు కావద్దని చెప్పడం అన్యాయమన్నారు. అధికారులు చెప్పిన విధంగా ఎటువంటి లోపాలు లేకుండా విధులను నిర్వహిస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని వేధించడం, గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని కార్మికులను విధుల్లో కొనసాగించి వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రెండో రోజు ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు షేక్ చిన్న అల్లాబక్షు, షేక్ మహబూబ్ సుభాని, శివరాత్రి రమాదేవి, పోలూరి రమణ, షేక్ సైదా, షేక్ మహబూబ్ సుభాని, బత్తుల నాగమల్లేశ్వరి, అక్కి పద్మ, షేక్ సైలు, ఎం.దీపిక పాల్గొన్నారు.

నిరసనలో ఉద్యోగ, కార్మికులు, నాయకులు

సత్తెనపల్లి ఆర్‌డిఒ గా రమణకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిగా జీవి.రమణకాంత్‌రెడ్డి ఉద్యోగబాధ్యతలు శుక్రవారం చేపట్టారు. గురజాల ఆర్‌డిఓగా పనిచేస్తూ సత్తెనపల్లికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన వి.మురళీకృష్ణ గురజాల రెవెన్యూ డివిజన్‌కు బదిలీ అయ్యారు. నూతన ఆర్‌డిఓకు పలువురు తహశీల్దార్లు పుష్పగుచ్ఛాలు అందచేసి స్వాగతం పలికారు.

టౌన్ ప్లానింగ్ అధికారిగా సుజాత

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక పురపాలక సంఘం టౌన్ ప్రణాళిక విభాగం అధికారిగా సుజాత బాధ్యతలను శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. వారి రాకతో కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న స్థానం భర్తీ అయ్యింది. స మంగళగిరి నుంచి బదిలీ పై ఇక్కడకు వ చ్చారు

ఎంపిడిఒ గా శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి ఎంపిడిఓగా బి.శ్రీనివాసరెడ్డి ఉద్యోగ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఈయన నకరికల్లు నుండి సాధారణ బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన జివి.సత్యనారాయణ రాజుపాలెంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

ఎపిఎం గా సునీత

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు మండల ఎంపిఎంగా బొబ్బ సునీత ఉద్యోగబాధ్యతలను శుక్రవారం స్వీకరించారు. ఈమె రాజుపాలెం ఎపిఎంగా పని చేసి ఉన్నారు. సాధారణ బదిలీలో భాగంగా పెదకూరపాడులో చేరారు.

ఆర్‌ఐగా కోటేశ్వరరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండల రెవెన్యూ కార్యాలయ ఆర్‌ఐగా పి.కోటేశ్వరరావు ఉద్యోగబాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఈయన ఈపూరు రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ బదిలీ పదోన్నతి పొంది రొంపిచర్లకు వచ్చారు. ఇక్కడి ఆర్‌ఐ సుబ్బారావు డిప్యూటీ తహశీల్దారుగా పదోన్నతి పొంది ఇదే రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఆర్‌ఐ కోటేశ్వరరావుకు విఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఈపూరు ఎంపిడిఒ గా కె.ప్రభాకర్

ప్రజాశక్తి - ఈపూరు

ఈపూరు ఎంపిడిఓగా కె.ప్రభాకర్ ఉద్యోగ బాధ్యతలు శుక్రవారం చేపట్టారు. మేడికొండూరులో పని చేస్తూ బదిలీపై ఈపూరు వచ్చారు. ఇక్కడి ఎంపిడిఓ ఏవి.రంగనాయకులు బదిలీపై ప్రకాశం జిల్లా వెళ్లారు.

ధిక్కరించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించినా పల్నాడు జిల్లాలో అన్ని ప్రైవేటు జూనియర్ కళాశాలలు, పాఠశాలలు యథావిధిగా నిర్వహిస్తున్నారని, ప్రభుతాన్ని ధిక్కరించి క్లాసులు నడిపే ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కోటా సాయికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 3 నుండి 13వరకు దసరా సెలవులు ప్రకటించినా ప్రైవేటు సంస్థలు పాఠశాల నుండి ఇంటర్ వరకు క్లాసులు నిర్వహిస్తున్నారన్నారు. దీనిని విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తున్న సంస్థలపై విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫిర్యాదు, వినతిపత్రం రాష్ట్రప్రభుత్వ ఇంటర్‌బోర్డుకు పంపించారన్నారు. కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలపై చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్, ప్రభుత్వ ఉత్తర్వుల ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఒక రైలుకు హాల్ట్ కల్పిస్తాం :రైల్వే జిఎం

ప్రజాశక్తి పెద్దకూరపాడు

పెదకూరపాడు రైల్వే స్టేషన్లో రేపల్లె ఫాస్ట్ పాసింజర్, పల్నాడు ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో ఒకదానికి హాల్ట్ కల్పిస్తామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, అరుణ్ కుమార్ జైన్ హామీ ఇచ్చారు. గురువారం విజయవాడలో జరిగిన ప్రాంతీయ రైల్వే అధికాలు, ఎంపిల సమావేశం సందర్భంగా నర్సరావుపేట ఎంపి లావు శ్రీకష్ణదేవరాయలు ద్వారా జిఎం జైన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. రెండు రైళ్లలో ఒకదానికి హాల్ట్ కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.శరచ్చంద్ర జ్యోతిశ్రీ, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు నిమ్మరాజు చలపతిరావు, పెద్దకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు, టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్, బెల్లంకొండ రామగోపాలరావు, గళ్ళా బాబు, షేక్ ముంతాజ్, వడ్లమూడి అప్పారావు, పొట్టి సత్యనారాయణ, పెద్దకూరపాడు జర్నలిస్టులు దాసరి బెన్నిబాబు, భూపతి హనుమయ్య, గోగులపాటి దాసు, షేక్ నజీర్, అనిల్, పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమస్యపై వదలక కృషి చేస్తున్న ఎంపి. శ్రీకృష్ణదేవరాయలుకు పెద్దకూరపాడు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

మరో గబ్బిలం పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఉపాధ్యాయిని, ప్రముఖ కవియిత్రి గంగవరపు సునీత రాసిన మరో గబ్బిలం పుస్తకాన్ని చిలకలూరిపేట పెన్షనర్స్ హోమ్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. కవయిత్రి సునీతను పలువురు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. దీనికి ప్రముఖ సాహితీ వేత్త గుంటూరు లక్ష్మి నరసయ్య, దండోరా ఉద్యమ నాయకులు పొనుగోటి కపాకర్, ఎంఇఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆదూరి వెంకటరత్నం, ప్రముఖ కవులు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ప్రముఖ కవి ఆదూరి వెంకట్ రత్నం అధ్యక్షత వహించారు. పుస్తక సమీక్షను డాక్టర్ పివి సుబ్బారావు నిర్వహించగా కవులు సాహితీ విమర్శకులు పానుగంటి కపాకర్ విడుదల సాంబశివరావు, జయరావు, కొత్తూరు సీతారామరాజు, దుగ్గినపల్లి నూకతోటి రవికుమార్, ఉసిరిపాటి బ్రహ్మయ్య పాల్గొన్నారు

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

మాచర్ల పట్టణంలోని స్థానిక ఎస్‌కెబిఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జువాలజీ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఉచిత క ంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి సహకారంతో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటించి కళ్లను కాపాడుకోవాలన్నారు. టీవీలు, సెల్‌పోనులను చూడడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మికుమారి, అధ్యాపక, అధ్యాపకేతర, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం నిధికి విరాళం

ప్రజాశక్తి - వినుకొండ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని వినుకొండ టిడిపి వినుకొండ ఎమ్మెల్యే జీవి.ఆంజనేయులు, ఉమ్మడి గుంటూరు జిల్లా (డిఎల్‌డిఏ) చైర్మన్ లగడపాటి వెంకట్రావు శుక్రవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో స్వయంగా కలిసి రూ.మూడు లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ముంద్రు. సుబ్బారావు, నాగేశ్వరరావు, బచ్చు. అంజిరెడ్డి, సినీ నిర్మాత లగడపాటి. శ్రీనివాస్, ఎం.సురేష్, సోమేపల్లి బ్రహ్మయ్య వీరగంధం. ప్రశాంత్, పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న వినుకొండ నియోజకవర్గ ఐదు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు లగడపాటి వెంకటరావు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆదినారాయణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎస్ ఆదినారాయణ అక్టోబర్ 1న నియమితులయ్యారు. ఈయన న్యాయవాదీ వృత్తిలో సుమారుగా 15 సంవత్సరాల నుండి ప్రజలకు సేవలందిస్తున్నారు. ఈయన ఎన్నికకు పలువురు న్యాయవాదులు అభినందించారు.

టిడిపి నాయకుడు బాలశౌరి మృతి

ప్రజాశక్తి- మాచర్ల

మాచర్ల పట్టణ టిడిపి సీనియర్ నాయకులు నల్లబోయిన బాలసౌరి(76) అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూసారు. విషయం తెలుసుకున్న మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి బాలసౌరి పార్థివదేహంపై పార్టీ కండువా కప్పి నివాళులు అర్పించారు. బాలసౌరి టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీకి నిశ్వార్థంగా పని చేశారని, ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. బాలసౌరి కుటుంబసభ్యులకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించారు. టిడిపి నాయకులు కొమెర దుర్గారావు, కజ్జం సైదయ్య, జూలకంటి అక్కిరెడ్డి, యాగంటి మల్లిఖార్జునరావు, ఎనుముల కేశవరెడ్డి, విద్యాధరణి మురళి, బృంగా లింగయ్య, కొమెర శివ, మంజుల అంజి ఉన్నారు.

ప్రజాశక్తి - విపిసౌత్

మాచర్ల మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన పసుపులేటి బ్రహ్మానాయుడు మరణ వార్త తనను బాగా కలచి వేసిందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువ నాయకుడి ఆకస్మిక మరణం పార్టీకి తీరనిలోటుని అన్నారు. తాళ్లపల్లి గ్రామంలో బ్రహ్మానాయుడు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ అండగా ఉంటుందని బ్రహ్మానాయుడు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

టిడిపి అభిమాని మృతి

ప్రజాశక్తి - కారంపూడి

కారంపూడి పట్టణానికి చెందిన టిడిపి కార్యకర్త తిరుమలశెట్టి విజయ్ అనారోగ్యంతో మృతి చెందాడు. టిడిపి నాయకులు స్పందించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మట్టి ఖర్చులకు రూ.పదివేలు అందజేశారు. కుటుంబసభ్యులకు ప్రగాఢసంతాపాన్ని తెలిపారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేసానుసారం టిడిపి అండగా ఉంటుందన్నారు. పరామర్శలో టిడిపి పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, పలిశెట్టి రాఘువ, తండా మస్తాన్ జాని, కార్యకర్తలు ఉన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

మంత్రి నారా లోకేష్‌ను ఆయన నివాసంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. తన శివశక్తి ఫౌండేషన్ ద్వారా వినుకొండ నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల విద్యార్థుల సౌకర్యాల కోసం రూ.15 లక్షలు విరాళంగా ఇస్తానని మంత్రి లోకేష్‌కు చెప్పినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ మొత్తాన్ని హాస్టళ్ల సౌకర్యాలకు ఉపయోగించాలని కోరారు.

రాజధాని అసైన్డ్ రైతులకు వారంలో కౌలుసొమ్ము

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని అసైన్డ్ రైతుల ఖాతాలోకి వారంలోగా కౌలు సొమ్ము జమ చేయడం జరుగుతుందని సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ చెప్పారు. శుక్రవారం రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు సిఆర్‌డిఎ ప్రాంతీయ ఉపకార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అసైన్డ్ రైతులు సిఆర్‌డిఎ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మూడేళ్ళుగా పెండింగ్‌లో ఉన్న కౌలుసొమ్ము చెల్లించాలని నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం నాయకులు ఎం.రవి, ఎం.భాగ్యరాజు, పేరం బాబురావు, అసైన్డ్ రైతులు గ్రీవెన్స్‌లో అదనపు కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అసైన్డ్ రైతుల కౌలు విషయమై సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పలుమార్లు విన్నవించామన్నారు. మూడేళ్లుగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదని కమిషనర్ వద్ద వాపోయారు. అదనపు కమిషనర్ స్పందిస్తూ రాజధానిలో మొత్తం 3,139 మంది అసైన్డ్ రైతుల్లో 50 శాతం రైతులకు కౌలు చెల్లింపు నిమిత్తం రూ.22 కోట్ల బిల్లులను సిఎఫ్ ఎంఎస్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. వారం రోజుల్లో కౌలుసొమ్ము అసైన్డ్ రైతుల ఖాతాల్లో జమ అవుతుందని తెలియజేశారు. మొత్తం మూడేళ్ళ కౌలును ఒకేసారి చెల్లిస్తారన్నారు. ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్‌జానీ, కుంభా వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, అమరావతి దళిత, బహుజన జెఎసి నాయకులు చిలకా బసవయ్య, మేరిగ నాగేశ్వరరావు, అసైన్డ్ రైతులు ప్రసాద్, మేరిగరాజా, నేలపాటి పాపమ్మ, కంతేటి నాగేంద్రం, బేతు బెనర్జీ, మేరిగశౌరి పాల్గొన్నారు.

కౌలు సొమ్ము కోసం అసైన్డ్ రైతుల ఆందోళన

సిఆర్‌డిఎ అదనపు కమిషనర్‌కు వినతి చేస్తున్న సిపిఎం నాయకులు

8న విజయవాడలో కౌలు రైతుల సదస్సు

ప్రజాశక్తి - తాడికొండ

అన్నదాత సుఖీభవ కింద హామీ ఇచ్చిన రూ.20వేలు వెంటనే కౌలు రైతులు, రైతుల ఖాతాలో జమ చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తాడికొండ పొన్నికల్లు గ్రామాల్లో ఆయన సదస్సు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో ఈ నెల 8న విజయవాడలో మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని కోరారు. వరద కారణంగా రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపరిహారం ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు దాని ఊసెత్తడం లేదని వాపోయారు. కౌలు రైతుల పేరుతోనే ఇ-క్రాప్ చేసి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. విజయవాడలో నిర్వహించే సదస్సుకు కౌలు రైతులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, జోషి, బాణావత్ భద్రయ్య, ఏరువ అంజిరెడ్డి, ఎం.శ్రీరాములు, మహేష్, సుబ్బారావు, కైలాస్, కౌలు రైతులు పాల్గొన్నారు.

సదస్సుకు హాజరవ్వాలని కరపత్రాలు పంచుతున్న నాయకులు

'రెవెన్యూ సిబ్బంది తిప్పుతున్నారు'

ప్రజాశక్తి - పెదనందిపాడు



తమ భూమిని భూరికార్డుల్లో ఆన్‌లైన్ చేయాలని కాళ్లు అరిగేలా రెవెన్యూ చుట్టూ తిరుగుతున్నా కార్యాలయ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండలంలోని నాగులపాడు గ్రామానికి చెందిన రైతు గొల్లపూడి సుబ్బారావు ఆవేనద వ్యక్తం చేశారు. శుక్రవారం ఆ రైతు తన బాధను వెల్లగక్కాడు. ఆయన మాటల్లోనే.. 'కొమ్మూరు గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 474లో రెండు ఎకరాల భూమి మా కూతురి పేరుపై ఉంది. 2011వ సంవత్సరంలో కూతురు మరణించడంతో మనవరాలు ధనేకుల ప్రియాంక పేరు మీద కాకుమాను రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ చేయించాను. నల్లమడవాగు ఆధునీకరణ పనుల నిమిత్తం 25 సెంట్లు భూమి తీసుకున్నారు. దానికి నష్టపరిహారం ఇచ్చారు. మిగిలిన 1.75 సెంట్లు పొలాన్ని ఇంతవరకు ఆన్లైన్లో ఎక్కిందచడం లేదు. ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవడం లేదు.' ఇప్పటికైనా రెవెన్యూ సిబ్బంది కనికరించాలని కోరారు.

కౌలు రైతులను ఆదుకోవాలని నిరసన

ప్రజాశక్తి - తెనాలిరూరల్

వరదల కారణంగా పంటలను నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం వాస్తవ సాగుదారులకే నష్టపరిహారం ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా జరుగుతోందన్నారు. రైతులకు నష్టపరిహారం అందకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అక్టోబర్ 8న విజయవాడలో జరిగే సదస్సుకు కౌలు రైతులు హాజరుకావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20వేలు వెంటనే ఇవ్వాలని కోరారు. పాల రైతుల సంఘం నాయకురాలు వేజెండ్ల తబిత మాట్లాడుతూ కొంతమంది రైతులకు నష్టపరిహారం రూ.4 నుంచి రూ.8 వేలు రావడం ఆందోళన కలిగిస్తుందన్నారు. కార్యక్రమంలో నేలపాడు సర్పంచ్ సోమవారపు నాగేశ్వరరావు, తాడిబోయిన వెంకటేశ్వరరావు, పిరాటి అప్పారావు, నన్నపనేని సురేష్ బాబు, బొడ్డు రత్న కిషోర్, కంచర్ల శివ పద్మారావు, అందె గోపీనాథ్, తెనాలి నిర్మల, టి.శాంతకుమార్, బి.అశోక్ కుమార్ పాల్గున్నారు.

ఫ్రైడే డ్రైడేపై ఇంటింటి అవగాహన

ప్రజాశక్తి - తెనాలి : పద్మశాలి పేట పెరుగు మార్కెట్ ప్రాంతంలో దోమల వల్ల వచ్చే వ్యాధులపై ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని సహాయ కమిషనర్ వి మహాలక్ష్మిపతి పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహి ంచారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎ.చంద్రమౌళి, గొడవర్తి నాగేశ్వరరావు, కొలకలూరి సురేష్ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని మూడో వార్డు పరిధిలో దేవాదాయ, అసైన్డ్, ఫారెస్ట్ భూముల్లో ఇండ్లు వేసుకొని నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, ప్రధాన డ్రైనేజీ కాల్వ నిర్మాణం చేయాలని సిపిఎం మూడో వార్డు శాఖా మహాసభ తీర్మానించింది. శుక్రవారం సిపిఎం మూడో వార్డు శాఖా మహాసభ జరిగింది. శాఖ కార్యదర్శిగా ఎం.నాగేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎస్-ఎస్.చెంగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, సిపిఎం నాయకులు ఎస్.గణేష్, ఎస్.వెంకటేష్, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కెఎల్‌యులో సమ్యక్-2024 వేడుకలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో 2024 అక్టోబర్ 4 నుండి 5 వరకు జాతీయ స్థాయి టెక్నో-మేనేజ్‌మెంట్ ఫెస్ట్ సమ్యక్-2024 ని నిర్వహిస్తుందని వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ తెలిపారు. ఈ ఫెస్ట్ ప్రారంభోత్సవ వేడుకను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. సీడ్ ఎపి చైర్మన్ జి.దీపక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ, నైపుణ్యాలను ఆయన ప్రశంసించారు. యువ విద్యార్థులు, భవిష్యత్తు నైపుణ్యాలను మెరుగుపరుచుకునే ఆవశ్యకతను తెలియజేశారు. అనంతరం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ, ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్లు డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, సమ్యక్ చైర్మన్ను దీపక్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. సమ్యక్ 2024లో ఎపి, టిఎస్ ఇతర భారతీయ రాష్ట్రాల నుండి మొత్తం పదివేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సీడ్ ఎపి చైర్మన్ జి.దీపక్‌రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

పలువురు అధికారుల బదిలీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని పంచాయతీరాజ్ శాఖలో భారీగా బదిలీలు జరిగాయి. దుగ్గిరాల ఎంపిడిఓగా అదిగొప్పల శ్రీనివాసరావు శుక్రవారం ఉద్యోగబాధ్యతలు స్వీకరించారు. ఆయన పొన్నూరు నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. అదేవిధంగా ఇఓపిఆర్‌డిగా కాకుమాను మండలం నుండి కావూరి జవహర్ లాల్ నెహ్రూ సూపరింటెండెంట్‌గా కొల్లిపర మండలం నుండి చంద్రమోహన్ బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. మండల వ్యాప్తంగా పలువురు కార్యదర్శులు బదిలీఅయ్యారు.

పేదలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ఆరూరు నుండి పుదుకుప్పం వరకు పూర్తిగా ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని ఆ ప్రాంత పేద విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. శుక్రవారం వారు డిప్యూటీ సిఎంను కలిసి విన్నవిద్దామని మంగళగిరి రాష్ట్ర జనసేన కార్యాలయానికి వచ్చారు. అక్కడ సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడంతో ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 20మంది నిరుపేద దళిత, గిరిజన విద్యార్థులు తమిళ మీడియం కోసం రానుపోను 62 కిలోమీటర్లు ప్రయాణించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుదుకుప్పంలో చదువుతున్నారన్నారు. ఆ పాఠశాలకు పేద విద్యార్థులు వెళ్లేందుకు 20 కిలోమీటర్లు వరకు మాత్రమే బస్సు సౌకర్యం ఉందని, మిగతా 12 కిలోమీటర్లు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు రోజుకు రూ.40 చార్జీలు పెట్టుకొని బడికి రాలేకపోతున్నారని వాపోయారు. ఇప్పటికే ఈ విషయంపై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కి విన్నవించామని, పరిష్కారం దొరక్క డిప్యూటీ సిఎంకు విన్నవిద్దామని వచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మైనర్ తమిళ మీడియం చదివే విద్యార్థులకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర మండలం వల్లభాపురం గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో గృహం పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితురాలికి తెనాలి రెడ్ క్రాస్ సంస్థ వారి ఆధ్వర్యంలో కొల్లిపర మండల తహశీల్దారు సిద్ధార్థ చేతులు మీదుగా వంట సామాగ్రి, దుప్పటి, చీర, తువాలు, సోప్స్ మొదలగునవి శుక్రవారం అందజేశారు ఈ కార్యక్రమంలో నాలం శ్రీమన్నారాయణ మూర్తి రెడ్ క్రాస్ మెంబర్ బుచ్చిబాబు, విఆర్ఓ శాంతి రాజు పాల్గొన్నారు

వరద బాధితులకు వాకర్స్ విరాళం

ప్రజాశక్తి-గుంటూరు

వదరబాధితుల సహాయార్థం 'స్నేహ పరిమళం వాకర్స్ అసోసియేషన్' సభ్యులు రూ.1.75లక్షల విరాళం అందజేశారు. శుక్రవారం ఈ మొత్తాన్ని సిఎం నారా చంద్రబాబు నాయుడిని కలిసి అందజేశారు. అందజేసినవారిలో అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి.రాము, గౌరవాధ్యక్షులు డాక్టర్ రాజా సిద్ధార్థ, అధ్యక్షులు జి.ఎస్.ఆర్ చౌదరి, కార్యదర్శి త్రిపురమల్లు, అశోక్ కుమార్ ఉన్నారు.

రేపు పి అండ్ టి ఎంప్లాయీస్ సొసైటీ వార్షికోత్సవం

ప్రజాశక్తి - తెనాలి

అక్టోబర్ 6న పి అండ్ టి ఎంప్లాయిస్ సొసైటీ 61 వార్షికోత్సవం సభను స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి చెరుకూరి భాగ్యరాజ్ శుక్రవారం తెలిపారు. వార్షికోత్సదం సందర్భంగా తెలంగాణా ప్రజానాట్యమండలి పల్లె నరశింహం ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలుంటాయి. సభ్యులు హాజరు కావాల్సిందిగా కోరారు.

గురువుల క్రీడోత్సాహం

జావెలిన్‌త్రో..

షాట్‌పుట్

ప్రజాశక్తి-గుంటూరు

నిత్యం ఉరుకుల పరుగుల జీవితం, పని ఒత్తిడితో గడిపే ఉపాధ్యాయులకు ఆటవిడుపు లభించింది. ఉపాధ్యాయుల సమస్యలపై ఉద్యమించే యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా గుంటూరులో శుక్రవారం రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 26 జిల్లాల నుండి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని గెలుపొందిన ఉపాధ్యాయులు దాదాపు 1200 మంది హాజరయ్యారు. మూడురోజులపాటు జరిగే ఈ పోటీల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు సైతం దూర ప్రాంతాల నుండి వచ్చి జావలిన్‌త్రో, రన్నింగ్, షటిల్, చెస్, క్యారమ్స్, షాట్‌పుట్ వంటి క్రీడాంశాల్లో పోటీపడ్డారు. గుంటూరు నగరంలోని ఎన్‌టిఆర్ స్టేడియం, పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ ప్రాంగణం, పోలీసు పెరెడ్ గ్రౌండ్, పిచ్చుకల గుంట గ్రౌండ్, కిట్స్ ఇంజినీరింగ్ కాలేజి గ్రౌండ్‌లో 15 రకాల క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు.క్రీడోత్సవాల ప్రారంభానికి ముందు జాతీయ జెండాను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జోజయ్య యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఫిజికల్ డైరెక్టర్ జగదీశ్వర్‌రెడ్డి సారథ్యంలో క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ ఆకట్టుకుంది.

క్యారమ్స్

చెస్


ప్రశంసాపత్రం అందుకుంటున్న విజేత

వాలీబాల్

క్రీడల నిర్వహణకు ఆర్థిక సాయం అందిస్తున్న జోజయ్య

క్రీడాకారులు

రన్నింగ్

మార్చ్‌ఫాస్ట్

పంట నష్టపరిహారం కౌల్దార్లకే ఇవ్వాలి

- సిఎం చెప్పినా నమోదు చేయని అధికారులు
- కౌలురైతుల సమస్యలపై 8న రాష్ట్ర సదస్సు : కౌలురైతు సంఘం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇటీవల అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన నేపథ్యంలో నష్టపరిహారాన్ని కౌలు రైతులకు కాకుండా భూ యజమానులకు జమైందని కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.రామారావు, వై.రాధాకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 1,63,292 ఎకరాల్లో పత్తి సాగవ్వగా వరదలతో సుమారు 30 వేల ఎకరాల్లో పైరు దెబ్బతిందని తెలిపారు. రైతులు ఇప్పటికే ఎకరాకు రూ.30 వేల వరకు పెట్టుబడులు పెట్టారని, రూ.15-20 వేలు కౌలు చెల్లించారని తెలిపారు. ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని ఎకరాకు రూ.10 వేల చొప్పున 21,212 ఎకరాలకు చెల్లించిందని పేర్కొన్నారు. నష్టపోయిన పంట మొత్తాన్ని నమోదు చేయలేదని, 5 ఎకరాల వరకే పరిమితి విధించారని విమర్శించారు. కౌలురైతుల పేర్లు ఈ-క్రాప్‌లో నమోదు చేయని కారణంగా భూ యజమానులకే పరిహారం దక్కిందని తెలిపారు. సిఎం ప్రకటించినా కౌలు రైతుల పేర్లను అధికారులు నమోదు చేయలేదని విమర్శించారు. నష్టపరిహారం రాని కౌలు రైతుల నమోదు కోసం వారి పేర్లు తాహశీల్దార్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ప్రభుత్వం అవకాశం కల్పించిందని, బాధిత కౌల్దార్లంతా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో భూమి నమోదు కాలేదంటూ ఈ-క్రాప్ చేయకుండా నిరాకరించడం సరికాదన్నారు. నష్టం జరిగిన పంటను గుర్తించి నమోదు చేయాలని, కౌలు రైతులకు న్యాయం చేయాలని, పంట నష్టపరిహారం రాని కౌలు రైతులకు ఉచిత పంటలబీమా కూడా వర్తించదని, ప్రభుత్వం పెట్టుబడి సహాయంగా ఇస్తామన్న రూ.20 వేలు రావని తెలిపారు. ఈ నేపథ్యంలో కౌలురైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 8 న విజయవాడ లో యం.బి.విజ్ఞాన కేంద్రంలో జరిగే కౌలు రైతుల రాష్ట్ర సదస్సులో కౌలు రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

జాతీయ ర్యాంకుల్లో టాప్ 100లో వర్సిటీకి నాలుగు ర్యాంకులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఈ ఏడాది ఆగస్టులో దేశంలో ప్రతిష్టాత్మకంగా భావించే మినిస్ట్రీ అఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రిలీజ్ అయిన ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్) ర్యాంకింగ్స్- 2024 లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వివిధ కేటగిరీలలో మెరిసిన సంగతి తెలిసినదే. వాటికి సంబందిచిన సర్టిఫికెట్స్ గురువారం యూనివర్సిటీకి చేరాయని ఇన్చార్జి వీసీ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు తెలిపారు. గతంతో పోల్చుకుంటే జాతీయ ర్యాంకుల్లో నాలుగు కేటగిరీలలో టాప్ 100లో నిలిచామని చెప్పారు. జాతీయ స్థాయిలో ఓవరాల్ కేటగిరీలో 97వ స్థానాన్ని, యూనివర్సిటీల కేటగిరీలో 59వ ర్యాంకు, స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ కేటగిరీలో 20 ర్యాంకు, యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలల విభాగంలో 63వ ర్యాంకును సాధించామన్నారు. ర్యాంకులకు సంబంధించిన డేటాను సమర్పించిన ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పి.రవిని అభినందించారు. టీచింగ్, లెర్నింగ్ - రిసోర్సెస్ (టిఎల్ఆర్), రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్ (ఆర్‌పి), గ్రాడ్యుయేషన్ అవుట్కమ్స్ (జిఒ), అవుట్ రీచ్ అండ్ ఇంక్లూజివిటీ (ఒఐ), పర్సెప్షన్ (పిఆర్) ఆధారంగా ర్యాంకింగ్ కేటాయించారని తెలిపారు.

వర్సిటీకి ఐఎస్ఒ సర్టిఫికేషన్

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ఐఎస్ఒ 9001:2015 సర్టిఫికేషన్ లభించింది. ఈ గుర్తింపు విశ్వవిద్యాలయం నిర్వహణ, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని తెలియజేస్తుంది. విశ్వవిద్యాలయం నిరంతరం నాణ్యత పెంపొందించడానికి కషి చేస్తుండటానికి ఈ సర్టిఫికేషన్ ప్రాధాన్యత కలిగినదని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గంగాధర్‌రావు పేర్కొన్నారు. వర్సిటీ కీర్తి ప్రతిష్టలు పెంచేందుకు నాణ్యమైన బోధన, పరిశోధన రంగాలను బలోపేతం చేసేందుకు ఇటువంటి గుర్తింపు సంస్థల సహకారం అవసరమన్నారు.

ప్రొఫెసర్ సరస్వతీరాజు అయ్యర్‌కు అరుదైన గౌరవం

ప్రజాశక్తి - ఎఎన్‌యు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ సరస్వతి రాజు అయ్యర్ లైఫ్‌బోట్ ఫౌండేషన్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు అమెరికాలోని లైఫ్ బోట్ ఫౌండేషన్ సేఫ్ గార్డెన్ హ్యూమానిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎరిక్ క్లీన్ సమాచారం పంపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సరస్వతీరాజు అయ్యర్‌ను వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధరరావు శుక్రవారం అభినందించారు.